


# గ్యాస్ కెవైసి అప్‌డేట్ పేరిట సైబర్ మోసాలు

**ఏపీకే ఫైల్స్ ఇన్‌స్టాల్ చేస్తే ఖాతాలు ఖాళీ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్ హెచ్చరిక**

**హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త**

గ్యాస్ కనెక్షన్ కేవైసీ అప్‌డేట్, అత్యవసర గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు సాగిస్తున్న సరి కొత్త మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని హైదరాబాద్ పోలీస్ కమిషనం వీసీ సజ్జనర్ హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరా గా చేసుకుని, నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతా ల్లోని సొమ్మును కాజేస్తున్నారని ఆయన ఆందో ళన వ్యక్తంచేశారు. కేవైసీ అప్‌డేట్ చేయాలంటూ వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే గుర్తు తెలియని లింక్‌లను క్లిక్ చేయడం, వారు పంపే ఏపీకే ఫైల్స్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయడం చాలా ప్రమాదకరమని స్పష్టం చేశారు. నేరగాళ్లు పంపే ఆ చిన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తే చాలు, మొబైల్ నియంత్రణ మొత్తం వారి చేతుల్లోకి వెళ్లి పోతుందని వివరించారు. దీనిద్వారా ఫోన్‌కు వచ్చే బ్యాంక్ ఓటీపీలు, రహస్య మెసేజ్‌లు నేరుగా సైబర్ నేరగాళ్లకు చేరిపోతాయని హెచ్చరించారు. ఇటీవల మహారాష్ట్రలోని డోంబివాలి ప్రాంతంలో జరిగిన ఓ ఘటనను ఆయన ఉదాహరణగా వివ రించారు. "ప్రముఖ గ్యాస్ కంపెనీ ప్రతినిధుల మని చెబుతూ సైబర్ నేరగాళ్లు ఇద్దరు మహిళ

సీపీ సజ్జనర్

లకు ఫోన్ చేశారు. గ్యాస్ కనెక్షన్ సమాచారం తోపాటు కేవైసీని వెంటనే అప్‌డేట్ చేయాలని నమ్మించి, వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపారు. ఆ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి అందులో ఉన్న ఫారం నింపాలని సూచించారు. ఆ మహిళలు వారు చెప్పినట్లే యాప్ ఇన్‌స్టాల్‌చేసి వివరాలు నమోదు చేయగానే, వారి బ్యాంకు ఖాతాల నుంచి ఏకం గా నాలుగు లక్షల రూపాయలు మాయం అయ్యాయి" అని వివరించారు.ఇలాంటి మోసాల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. అలాగే, తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామంటూ, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ప్రకటనలను నమ్మవద్దని కోరారు. ముందుగా డబ్బులు చెల్లిస్తేనే గ్యాస్ వస్తుందని నమ్మబలికే సందేశాలు వస్తే, అవి కచ్చితంగా సైబర్ మోసాలేనని గుర్తించాల న్నారు. ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి గుర్తుతెలి యని వ్యక్తులకు బ్యాంక్ ఖాతావివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్‌వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ పంచు కోవద్దని స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్ లేదా కేవైసీ అప్‌డేట్ కోసం గ్యాస్ కంపెనీలకు చెందిన అధికారిక యాప్స్, వెబ్‌సైట్లను మాత్రమే విని యోగించాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీ కార్యా లయానికే వెళ్లి సంప్రదించడం సురక్షితమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తతే అసలైన విరుగుడని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ మోసా లకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలని సూచించారు.

# పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

**పరీక్ష రాసిన 74383 మంది విద్యార్థులు**
**773 మంది గైర్హాజరు**

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:**

జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 9.30 నుంచి 12.30 వరకు తొలి ఎగ్జామ్ జరగగా రెగ్యులర్ విద్యార్థులు 74,383 మందికిగాను 73,610మంది పరీక్షలకు రాయగా 773 మంది గైర్హాజరయ్యారని, అలాగే ప్రైవేట్ విద్యార్థులకు 247 విద్యార్థులకుగాను 203 మంది హాజర య్యారని 44 మంది గైర్హాజరయ్యారని విద్యా శాఖ అధికారులు వివరించారు. కాగా పదవ తర గతి వార్షిక పరీక్షల నిర్వహణ సందర్భంగా జూబ్లీ హిల్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాప్తంగా 362 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిం చడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రంలోని విద్యా ర్థుల సంఖ్య, ఏర్పాటుచేసిన వసతులను ఆమె పరిశీలించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.తదుపరి కేంద్రం లోని విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును ఆమె పరిశీలించారు.అలాగే పరీక్షా కేంద్రాల్లో విద్యార్థు

విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

లకు ఎక్కడా సమస్యలు, ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా ప్రశాంతవాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలి పారు. వేసవి దృష్ట్యా నిరంతర విద్యుత్, తాగు నీరు, మెడికల్ శిబిరంలో మెడిసిన్స్ తోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పలు జాగ్రత్తలు తీసుకో వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం తనిఖీలో భాగంగా ఇంచార్జ్ హెచ్ఎం మాట్లాడుతూ తమ సెంటర్‌లో 234 మంది విద్యార్థులకుగాను 234 మంది పరీక్షకు హాజరయ్యారని, గదికి 20 మంది విద్యార్థులు చొప్పున 11 గదులలో పరీక్షలు ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. అలాగే కేంద్రంలో తాగునీరు, మెడికల్ సదుపాయం, పరీక్ష కేంద్రాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ తదితర అంశా లపై కలెక్టర్‌కు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీకాంత్‌రెడ్డి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ దేవరాజ్, ఉపాధ్యాయులు, పోలీస్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టోలిచౌకి కుతుబ్ షాహి సెవెన్ టూంబ్స్ వద్ద అగ్నిప్రమాదం దృశ్యం

## టోలిచౌకి కుతుబ్‌షాహి సెవెన్ టూంబ్స్ వద్ద భారీ అగ్నిప్రమాదం

**తప్పిన పెనుప్రమాదం**

**మెహిదీపట్నం, మార్చి 14, ప్రభాతవార్త :** టోలిచౌకి కుతుబ్ షాహి సెవెన్ టూంబ్స్‌వద్ద భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా ఉన్నాయి. టోలిచౌకి సెవెన్ టూంబ్స్ ప్రాంతంలో ఉన్న మసీద్‌ఎతోహీద్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటలు మసీదు పక్కనే ఉన్న షాపులకు వ్యాపించాయి. అక్కడ ఉన్న టైర్లు, చిన్న గ్యాస్‌సిలిండర్లు పేలడంతో అగ్నికీలలు మరింత ఉధృతమ య్యాయి. సమీపంలోని మెకానిక్‌షాప్, గ్యాస్ సర్వీసింగ్ సెంటర్, టిఫిన్ సెంటర్‌లు ఈ ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. మసీదులో ఆ సమయంలో రంజాన్ ప్రార్థనల దృష్ట్యా 000 మంది ఉన్నారని, దైవకృపవల్ల ఎవరికీ ఎలాంటి ప్రాణ ాపాయం కలగలేదని టోలిచౌకి కార్పొరేటర్ మహమ్మద్‌రషీద్ ఫరాజుద్దీన్ తెలిపారు. ఆస్తినష్టంపై అంచనా వేస్తున్నామని, బాధితులకు అండగా ఉంటామన్నారు.

## పాడుబడిన బావిలో శవమై తేలిన తప్పిపోయిన బాలుడు

**చాంద్రాయణగుట్ట, మార్చి 14, ప్రభాతవార్త :** తప్పిపోయిన ఒక బాలుడు పాడుబడిన బావిలో శవమై కనిపించాడు. ఛత్రినాక పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు ఇన్‌స్పెక్టర్ బి.కోటేశ్వర రావు తెలిపిన ప్రకారం... అలియాబాద్ రాజన్నబావి శారదా కళాశాల ప్రాంతానికి చెందిన పెయింటింగ్ పనిచేసే కొండపల్లి గౌతమ్(17) ఈనెల 4వ తేదీన ఇంట్లోంచి వెళ్లి కనిపించకుండాపోయాడు. కుటుంబ సభ్యులు అతనికోసం గాలించారు. ఫలితం లేకపోవటంతో బాలుడి తండ్రి సుభాష్ ఈనెల 8న ఛత్రినాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అకిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తప్పిపోయిన గౌతమ్ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో 13వ తేదీ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అలియాబాద్ శారదా కళాశాల సమీపంలోగల పాడు బడిన పూలమ్మ బావి నుండి దుర్వాసనలు వస్తున్నాయి. దీంతో బస్తీవాసులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ బి.కోటేశ్వర్‌రావు, సిబ్బంది పాడుబడిన పూలమ్మ బావి వద్దకు చేరుకొని పరిశీలించగా అందులో ఒక కుళ్లిపోయిన శవం కనిపించింది. చీకట్లో బావిలోకి దిగి శవాన్ని వెలికి తీసేందుకు సరిపడి వెలుతురు లేకపోవటంతో శనివారం ఉదయం డీఆర్ఎఫ్, క్లూస్, ఫైర్ బృందాలు, ట్యాంక్‌బండ్ శివ సహాయంతో పదిరోజుల కుళ్లిన శవాన్ని వెలికి తీశారు. ఆ శవం గౌతమ్ దేనని అతని కుటుంబ సభ్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోలీసులు ఉస్మానియాకు తరలించి పోస్టు మార్టం జరిపించారు. బాధిత కుటుంబ సభ్యుల కోరిక మేరకు సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్‌రావు వెల్లడించారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**జూబ్లీహిల్స్, మార్చి 14, ప్రభాతవార్త :** బోరబండలో ఇటీవల జరిగిన పెయింటర్ హత్యకేసులో నిందితుడిని బోరబండ పోలీసులు అరెస్ట్ చేశారు. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 8న మోతినగర్‌లోని పాదబాటపై షేక్ కలీల్ అనే పెయింటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టిన బోరబండ పోలీసులు అల్లాపూర్ ప్రాంతానికి చెంది మోతినగర్‌లో పాదబాటపై నివసించే రోజువారి కూలీగా పనిచేసే మహ్మద్ మహ బూబ్(40) ఈ హత్య చేసినట్లు గుర్తించారు. మోతినగర్‌లోని జేఎస్ వైన్‌షాప్ వద్ద అనుమానస్పదంగా తచ్చాడుతున్న అతన్ని అరెస్ట్ చేసి నట్లు తెలిపారు. మోతినగర్‌లో పాదబాటపై మద్యం తాగే సమయంలో గొడవ జరిగిందని, ఈక్రమంలోనే గ్రానైట్ రాయితో తలపై మోది హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడని బోరబండ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తెలిపారు. జూబ్లీహిల్స్ జోన్ డీసీపీ రమణారెడ్డి, అదనపు డీసీపీ శ్రీకాంత్, ఏసీపీ రాఘవేంద్రరావుల ఆధ్వర్యంలో ఈ కేసును దర్యాప్తు చేశామని, కేసును ఎస్సైలు మధుసూదన్, కాశయ్యలు ఛేదించారని, వారిని అభినందించారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ సురేందర్, చిత్రంలో నిందితుడు(తలకు కవరు ఉన్న వ్యక్తి)

## రోడ్డు భద్రత, మహిళా సాధికారతపై బైక్ ర్యాలీ

**హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత, మహిళా సాధికారత పై శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు నుంచి టీ హబ్ వరకు ఈ బైక్ ర్యాలీ కొనసాగింది. ఐడీఎల్ చెరువు వద్ద అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, పారా సైకిలిస్ట్ తాన్య పలు ప్రాంతాల బైకర్స్ పాల్గొన్నారు.

# పర్యావరణం, పారిశుధ్యం మెరుగుపడాలి

**ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతిష్టాత్మక 99 రోజుల కార్యాచరణ-"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విస్తృతం గా పర్యటించారు. ఈ సందర్భంగా పర్యావరణం, పారిశుధ్యం, పౌర సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆర్‌కెపురం, టెలిఫోన్‌కాలనీ, చిత్రా లేఔట్ ప్రాంతాలను సందర్శించి రోడ్డు మార్జిన్లు, హెచ్‌ఎండబ్ల్యుఎస్ఎస్‌బి సిల్ట్ తొలగింపు, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, వాణిజ్య దుకాణాలవద్ద డస్ట్‌బిన్ల నిర్వహణ వంటి అంశాలను పరిశీలిం చారు. అపార్ట్‌మెంట్‌లలో గార్బెనింగ్ నిర్వహణను మెరుగుపరచాలని, అలాగే ఆటోల ద్వారా చెత్త సేక రణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. చిత్రా లేఅవుట్ ప్రాంతంలో ఎల్‌బినగర్ అసోసియేషన్ ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి కాలనీలో పందుల సమస్యను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని సంరక్షించేందుకు స్థానిక నివా సితులు సొంత ఖర్చుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో దేవాలయం నిర్మా ణం కోసం 2023లో 1000 గజాల భూమిని కేటా యించాలని అప్పటి సీఎస్ రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేసినట్లు, ఇప్పటికే అధికారులు సర్వే, మార్కింగ్ పూర్తి చేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు. మొత్తం ప్రభుత్వభూమి 4200 గజాలు ఉండగా, తుది

ఆర్‌కెపురం, టెలిఫోన్‌కాలనీలో పర్యటిస్తున్న ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

అనుమతిపత్రం ఇంకా పెండింగ్‌లోఉన్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈవెస్ట్ కలెక్షన్ సెంటర్‌ను కమి షనర్ పరిశీలించారు. పార్క్‌లో నడకకు వచ్చే వాకర్స్‌తో మాట్లాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉం చాలని సూచించారు. అలాగే పార్కు ప్రాంతంలో పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని పారి శుధ్య సిబ్బంది,అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణి.. సమస్యలకు చక్కని పరిష్కారం..**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) పరిధిలోని పౌరుల సమస్యలను త్వరగా పరిష్క రించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎంఎంసి కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటలవరకు మల్కాజిగిరి మున్సి పల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు సమస్యలు, ఫిర్యాదులు, వినతులను నేరు గా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడానికి అవకాశం ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి, వాటిపై సంబంధిత విభాగాల అధికారులు తక్షణ చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పౌరులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా తెలియజేయాలని కమిషనర్ సూచించారు.

ఆందోళన వ్యక్తంచేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు టిఆర్ఎస్‌నాయకులు

## పదో తరగతి పరీక్షల నిర్వహణలో బోర్డు వైఫల్యం

**చదువుకుంటున్న పాఠశాలలోనే పరీక్ష కేంద్రం ఏర్పాటు**

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 14, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి మండల పరిధిలో పదో తరగతి పరీక్ష నిర్వహణలో ఎస్ఎస్సి బోర్డు వైఫల్యం నిర క్ష ్యం కారణంగా విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలల్లోనే వారి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంతో పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు టిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని వివేకా నందనగర్‌ల గల న్యూఎరా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ విషయం బయటికి పోకుండా పాఠశాల యాజమాన్యంతోపాటు విద్యాశాఖఅధికారుల జాగ్రత్త గా వ్యవహరించారు. ఇతరుల ద్వారా విషయం బయటపడడంతో విద్యా శాఖ అధికారులు చేసిన తప్పును తప్పుదిద్దే చర్యలను చేపట్టడం విస్మ యాన్ని కలిగిస్తుంది. పాఠశాల యాజమాన్యంతో విద్య శాఖ అధికారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున డీల్ కుదుర్చుకొని పరీక్ష కేంద్రాన్ని స్థానికంగా వచ్చేటట్లు చేసుకున్నారని స్థానికులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.

## జంబ్లింగ్ విధానంలోనే సెంటర్ ఎంపిక

**డీఈవో మేడ్చల్ మల్కాజ్‌గిరి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు సంబంధించి 257 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాం. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులను జంబ్లింగ్ విధానంలో కేటాయింపు చేస్తారు.న్యూఎరా పాఠశాలకి చెందిన 337 మంది ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ జోన్‌లో మొత్తం 4 సెంటర్లను ఏర్పాటు చేశామని వాటిలో 13 పాఠశాలలకు చెందిన 857 మంది విద్యార్థులను కేటాయించడం జరిగిందన్నారు. జంబ్లింగ్ విధానంలో భాగంగా ఈ పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు ఇదే పాఠశాల పరీక్షా కేంద్రంలో కేటాయించబడ్డారని తెలిపారు. ఆ పాఠ శాల విద్యార్థులను ఒకేచోట కాకుండా జంబ్లింగ్ పద్ధతిన కేటాయించ బడ్డారని వారందరు ఒకే చోట పరీక్షలను రాయడం జరగదన్నారు. ఈ పరీక్షా కేంద్రానికి అదే పాఠశాల సిబ్బందిని కాకుండా పుర్తిగా ప్రభుత్వ ఉపాధ్యాయులచే మాత్రమే పరీక్షల నిర్వహణను చేపడుతున్నామని డీఈవో స్పష్టం చేశారు. నలుగురు సిట్టింగ్ స్క్వాడ్స్‌గా రెవెన్యూ శాఖ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులే కుండా పూర్తిగా పారదర్శకంగా పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డీఈవో ప్రకటనలో స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: విహెచ్

**హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు పాటించాలని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు అన్నారు. వాహనదారులకు హెల్మెట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ వాహనదారులకు విలువైన ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించాలని సూచించారు. రాంగ్‌రూట్, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదన్నారు. ప్రతి వాహనదారుడు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు మోతే రోహిత్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పి.నారాయణస్వామి, పులి జగన్. పిసిసి మాజీ కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్. ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ నేత, పంజాల వెంకటేష్ గౌడ్, జహంగీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య హెచ్‌జె దొర అంత్యక్రియలు

**హైదరాబాద్(జూబ్లీహిల్స్), మార్చి 14,ప్రభాతవార్త**

దివంగత మాజీ డిజిపి హెచ్‌జె దొర అంత్యక్రి యలు శనివారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అశ్రునయనాల మధ్య అధికార లాంఛనాలతో ముగి శాయి. శుక్రవారం మధ్యాహ్నం దొర అనారోగ్యంతో నిమ్స్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే. బం జారాహిల్స్‌లోని దొర ఇంట్లో భౌతికకాయాన్ని శని వారం మధ్యాహ్నంవరకు ప్రముఖుల సందర్శనార్థం ఉంచారు. దొర భౌతికకాయాన్ని పలువురు ప్రము ఖులు సందర్శించి నివాళులర్పించారు. దొర స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జర్జంగి కావడంతో అక్కడి నుంచి పలువురు నేతలు శనివారం ఉదయం హైదరాబాద్ కు వచ్చి దొర భౌతికకాయానికి నివాళులర్పించారు. మాజీ గవర్నర్ రామోహ్మన్‌రావు మాజీ హోంమంత్రి దేవేంద్రగౌడ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తోపాటు విశ్రాంత ఐఎఎస్ అధికారి జయ ప్రకాష్‌నారాయణ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఎపి మాజీ డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎపిఎస్ఆర్టీసీ ఎండి బాలసుబ్రమణ్యం, విశ్రాంత ఐపిఎస్‌లు తిరు మలరావు, సురేంద్రబాబు, అనురాధ, తెలంగాణ మాజీ డిజిపిలు మహేందర్‌రెడ్డి, జితేందర్, రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి, సిటీకొత్వాల్ సజ్జనార్, ఐపిఎస్ అధికారి సందీపనశాండిల్య, విశ్రాంత ఐపిఎస్ అధి కారులు రాజీవ్ త్రివేది, మాజీ డిజిపిలు కృష్ణారావు, అరవింద్‌రావు, రాజేంద్రకుమార్, సహా పలువురు దొరకు నివాళులు అర్పించారు. అనంతరం దొర భౌతికకాయాన్ని బంజారా హిల్స్‌లోని ఆయన ఇంటి నుంచి జూబ్లీహిల్స్ లో గల మహాప్రస్థానానికి పోలీసు అధికారులు తరలించారు. ఈ సమయంలో డిజిపి శివధర్‌రెడ్డి, సిటీ కొత్వాల్ సజ్జనార్, సైబరాబాద్ కొత్వాల్ రమేష్ తదితరులు దొర పాడెను మోశారు. మహాప్రస్థానంలో దొర కుమా రుడు సత్యనారాయణ అంత్యక్రియల క్రతువును నిర్వహించారు. ఈ సమయంలో పోలీసులు దొర భౌతికకాయానికి గౌరవ వందనం సమర్పించి గాలిలో తూటాలు పేల్చారు.

దొర భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ హరిచందన

దొర భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ హరిచందన

## ఫైర్ సేఫ్టీపై టౌన్‌ప్లానింగ్ ముమ్మర తనిఖీలు

**6జోన్లలో 252 భవనాల పరిశీలన..పలు చోట్ల ఫైర్‌సేఫ్టీ లోపాల గుర్తింపు**

**వెంటనే సవరించుకోవాలని యజమానులకు నోటీసులు**

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఫైర్ సేఫ్టీ చర్యలను సమీక్షిస్తూ జీహెచ్ఎంసీప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ తనిఖీలను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నగరంలోని ఆరు జోన్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 252 భవనాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న వాణిజ్య సముదాయాల్లో ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటిస్తున్నారా అనే విషయాన్ని అధికారులు సమీక్షించారు. భవనాల్లో అమలులో ఉన్న ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, భవన యజమానులు, నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా సెల్లార్‌లలో ప్రమాదకర పదార్థాలు నిల్వ ఉంచు తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ఎక్కడైనా ప్రమాదకర పదార్థాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే వాటిని తొలగించాలని యజమా నులు సూచించారు. అలాగే ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం లేదా పని చేయని పరిస్థితుల్లో ఉన్న చోట్ల వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని నోటీసులు జారీ చేశారు. తనిఖీలలో చాలా వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఉన్నట్లు గుర్తించగా, కొన్నిచోట్ల లోపాలు కనిపించాయి. అలాంటి భవనాలను గమనిస్తూ నిబంధనలకు అనుగుణంగా భద్రత చర్యలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.అగ్ని ప్రమాదాలను నివారించేందుకు మరియు ఫైర్ సేఫ్టీ కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు.

రక్షణ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

## కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలి

**కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ సదరన్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ శనివారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కంటోన్మెంట్‌లో నెలకొన్న నూతన బిల్డింగ్ బైలాస్, మార్టిగేజ్ విధానం వంటి అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. అదేవిధంగా బోర్డులో స్థానిక ప్రజాప్రతినిధుల లేక నామినేటెడ్ మెంబర్ ఏర్పాటు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారన్నారు. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన 1200 కోట్ల సర్వీస్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఈఓ అరవింద్‌కుమార్ ద్వివేది, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

జనసేన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్

**కూకట్‌పల్లి, మార్చి 14, ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీ 5వ ఫేస్‌లోని రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ తాళ్లూరి రాము, ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్కే సాగర్, రాష్ట్ర నేతలు రాధారం రాజలింగం, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జనసేన నాయకులు, వీర మహిళల సమక్షంలో పార్టీ జండా ఆవిష్కరించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 2014లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీనీ ప్రారంభించామని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూసే విధంగా పవన్ కళ్యాణ్ విధానాలు ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా, గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్ కార్పొరేషన్ డివిజన్ జనసేన నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో ఎక్స్‌ప్రెస్ ఛార్జీలతో డీలక్స్‌లో ప్రయాణం

**చాంద్రాయణగుట్ట, మార్చి 14, ప్రభాతవార్త :** టీజీఎస్ ఆర్టీసి మెట్రో ఎక్స్‌ప్రెస్ ఛార్జీలతో మెట్రో డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని ఫలక్‌నుమా డిపో మేనేజర్ ఎన్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో టీజీఎస్ ఆర్టీసి ఈ మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెట్రో డీలక్స్ ధరలు... 2 కిలోమీటర్లకు రూ.15, 4 కిమీలకు రూ.25, 6కిమీలకు రూ.30, 8కిమీలకు రూ.40, 10కిమీలకు రూ.40, 12కిమీలకు రూ.40, 14కిమీలకు రూ.40, 16కిమీలకు రూ. 45, 18 కిమీలకు రూ. 45, 20 కిమీలకు 45 లను నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం
## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

అతిథులను సత్కరిస్తున్న దృశ్యం

**పేట్‌బషీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కొంపల్లిలో శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం ఆవిష్కరణతోపాటు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. కొంపల్లి హమ్‌స్టన్ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. సంఘ అధ్యక్షుడిగా చిట్టిమల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తోట బిక్షపతి, కోశాధికారిగా వెంకటేశం, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా చీల రాముతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, బొగ్గారపు దయానంద్ ఎంఎల్‌సీ, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఉప్పల శ్రీనివాస్ గుప్త, చీకోటి ప్రవీణ్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఆర్య వైశ్యుల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారు రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం అతిథులు తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, అయిత రాములు, మీడియా సెల్ కన్వీనర్ సుదీర్ మంకాల, లింగా కృష్ణమూర్తి, ఈశ్వర్, నాగరాజు, సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## 'డొమెస్టిక్ వర్కర్స్ బిల్లు-2026'ను
## అసెంబ్లీ సమావేశాల్లో తీసుకురావాలి

**సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:**

గృహకార్మికులు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో 'తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ బిల్-2026' బిల్లును ప్రవేశపెట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కేవలం శ్రమశక్తిపై ఆధారపడి రాష్ట్రంలో 11 లక్షల మంది గృహకార్మికులు ఉన్నారని, వారి హక్కులను గుర్తించి రక్షణ కల్పించే విధంగా తగు చట్టం తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర గృహకార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకల్లో పివోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, సామాజిక కార్యకర్త సజయ, సంగమిత్ర ప్రతినిధి మీరా, మాంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ వర్గీస్ తదితరులు ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఉన్న మూడు కోట్ల మంది గృహకార్మికులకు సమగ్రమైన చట్టాన్ని తీసుకురావాలని, సుప్రీం కోర్టు గత ఏడాది జనవరి 29న ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని, ఈ తీర్పులో కార్మికులపై జరుగుతున్న దోపిడీ, చట్టపరంగా గుర్తింపు లేకపోవడం గురించి కోర్టు ప్రస్తావించిందని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు సిఎం రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డులను ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ నెల 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో డొమెస్టిక్ వర్కర్స్ బిల్లును ఆమోదించాలని వారు కోరారు.

# ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రోత్సాహం అవసరం

### 'వార్త' తెలుగు జాతీయ దినపత్రిక సిఎండి, మాజీ ఎంపి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

గ్రామభారతి మూలం సంతలో స్టాల్‌ను సందర్శిస్తున్న యువతి

**తార్నాక, మార్చి 14 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యం, రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రకృతి పరిరక్షణకు ఆర్గానిక్ వ్యవసాయం ఎంతో అవసరమని మాజీ రాజ్యసభ సభ్యులు, 'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ కుమార్‌సంఘీ అన్నారు. రైతులు పండించే ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలకు నేరుగా అందించేలా వేదికలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని ఆయన పేర్కొన్నారు. గ్రామ భారతి ఆధ్వర్యంలో మూలం సంత పేరుతో తార్నాక మర్రి కృష్ణారెడ్డి హాల్లో నిర్వహించిన సంతను ఆయన సందర్శించారు. ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాధాన్యతపై, రైతులు పండించిన ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంతలో ఉన్న స్టాల్లను సందర్శించారు. మహిళలు, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయ నాల వినియోగం పెరగడం వల్ల నేటి కాలంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు. అందువల్ల ప్రజలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించడానికి ఆర్గానిక్ ఆహార పదార్థాలను వినియోగించడం చాలా అవసరమని సూచించారు. రైతులు సహజ పద్ధతు ల్లో పండించే ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన వివరించారు. అలాంటి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించేలా ప్రత్యేకంగా సంతలు, మార్కెట్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు సరైన ధర లభించడం తోపాటు వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైతులు పండించిన వస్తువులను అమ్ముకునే విధంగా ఒక వేదికను ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించడం సమాజానికి చాలా ఉపయోగకరమని గిరీష్ కుమార్ అన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని సహజ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని ఆయన సూచించారు. అలాగే రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని గిరీష్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గిరీష్ కుమార్ సంఘీ మూలం గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్యకళను అభినందించారు.

అంతకుముందు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త యమునా పాఠక్ హాజరై మాట్లాడుతూ తాను చేపట్టిన 'మన గుడి – మన బలం' కార్యక్రమంలో భాగంగా దేవాలయాల్లో ధూపం, దీపం, నైవేద్యం కోసం అవసరమైన వస్తువులను మూలం సంతలోని రైతుల వద్ద నుంచే కొనుగోలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అలాగే సక్సెస్ మంత్ర ఉదయశ్రీ పటేల్, సిఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హేమ, జ్యోతి పాల్గొన్నారు. సంతలో స్టాల్లు నిర్వహిస్తున్న 60కి పైగా మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్గానిక్ వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని వారు అభిప్రాయపడ్డారు ప్రతిష్టాత్మకమైన గ్రామ భారతి నారీ శక్తి పురస్కారంను విజయా హెల్దీ ఫుడ్స్ అధినేత ఈగ విజయలక్ష్మీ అందుకున్నారు. అలాగే మాస్టర్ చెఫ్ పోటీల్లో రెండవ విజేతగా నిలిచిన మంచిర్యాల జిల్లాకు చెందిన రైతు రాచకొండ చందన, ఆమె కుమార్తె రాచకొండ సాయి శ్రీలకు ప్రత్యేక సత్కారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ భారతి అధ్యక్షులు సూర్యకళ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి మూలం సంత వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రైతుల ఉత్పత్తులకు సరైన వేదిక కల్పించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా వ్యాపారులు, రైతులు, గ్రామ భారతి కార్యకర్తలు, పలువురు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

## ఎల్‌బి స్టేడియంలో ఇఫ్తార్ విందు..
## ట్రాఫిక్ ఆంక్షలు

**సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో నిర్వహించనున్న 'దావత్-ఎ-ఇఫ్తార్-2026' కార్యక్రమం దృష్ట్యా సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అవసరాన్ని బట్టి ఈ క్రింది విధంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలు జరుగుతాయి. పరిస్థితిని బట్టి ట్రాఫిక్ మళ్లింపులు, లేదా నిలిపివేయబడే ప్రాంతాలు, మార్గాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఏఆర్ పెట్రోల్ పంప్ జంక్షన్ నుంచి బిజెఆర్ విగ్రహం వైపు వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ పంప్‌వద్ద నాంపల్లి రైల్వే స్టేషన్ వరకు మళ్లించడం జరుగుతుంది. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ పెట్రోల్ పంప్ వైపు వచ్చే వాహనాలను బిజెఆర్ విగ్రహం వద్ద ఎస్‌బిఐ అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు మళ్ళిస్తారు. సుజాత స్కూల్ లైన్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ బిల్డింగ్ వైపు వచ్చే వాహనాలను సుజాత స్కూల్ జంక్షన్ వద్ద నాంపల్లి వైపుకు మళ్ళిస్తారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు లక్డికాపూల్, ఇక్బాల్ మినార్, రవీంద్రభారతి, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జంక్షన్, బషీర్‌బాగ్ బిజెఆర్ విగ్రహం సర్కిల్, ఎస్‌బిఐ గన్ ఫౌండ్రి, ఏఆర్ పెట్రోల్ పంప్ , కెఎల్‌కె బిల్డింగ్, లిబర్టీ వరకు. ఆర్టీసీ బస్‌లు రవీంద్రభారతి నుంచి బిజెఆర్ విగ్రహం వైపు వెళ్ళే ఆర్‌టిసి బస్‌లను, ట్రాఫిక్ పరిస్థితిని బట్టి ఏఆర్ పెట్రోల్ పంప్ వద్ద నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళిస్తారు. పైన పేర్కొన్న సమయాల్లో వాహనందారులు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, ప్రయాణంలో ఏదైనా అసౌకర్యం కలిగితే దయచేసి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ హెల్ప్‌లైన్ నెంబరు 9010203626కు ఫిర్యాదు చేయాలని ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ డి.జోయల్ డేవిస్ కోరారు.

## విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలి
### టిఎల్ఎఫ్ డిమాండ్

**చిక్కడపల్లి, మార్చి 14 (ప్రభాతవార్త) :** తెలంగాణ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం నియమించిన విద్య కమిషన్ నివేదికపై శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు ఎం. రామకృష్ణ, గంగారెడ్డి, రజని, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ఉస్మానియా, కాకతీయ, కేంద్రీయ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ యాజమాన్యాలు పాల్గొని కమిషన్ సిఫార్సులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అనంతరం టీఎల్ఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్య కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను లోతుగా విశ్లేషించినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థ బలోపేతం కావాలంటే బడ్జెట్‌లో కనీసం 15 నిధులను విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. త్వరలోనే విద్యావేత్తలతో కూడిన ఒక బృందం ముఖ్యమంత్రిని కలిసి, ఈ నివేదికపై తమ అభిప్రాయాలతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు ఫోరం ప్రకటించింది. ఇలాంటి చర్చా వేదికలను జిల్లా స్థాయిల్లోనూ నిర్వహించాలని టీఎల్ఎఫ్ నిర్ణయించింది. ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభతో పాటు కళలను ప్రోత్సహించాలి

**యూసుఫ్‌గూడ, మార్చి 14, ప్రభాతవార్త :** విద్యార్థుల ప్రతిభను అభినందించడంతోపాటు చదువు, కళలను ప్రోత్సహించాల్సిన అవసరంఉందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ అన్నారు. శనివారం వెంగళ్‌రావునగర్ డివిజన్ పరిధిలోని సిద్ధార్థనగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీనిధి కిడ్స్ క్యాస్టిల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కలిగిన విద్యను అందించినప్పుడే భవిష్యత్‌లో రాణించగలుగుతారని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు, కో డైరెక్టర్ సుఖుమార్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ కె.గీత, వైస్‌ప్రిన్సిపల్ విమలరాజేశ్వరి, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు భార్గవి, దీప్తి, రెబెకా, తస్నీమ్, రాధిక, సంధ్య పాల్గొన్నారు.

## రంజాన్ కానుకులు పంపిణీ

**యూసుఫ్‌గూడ, మార్చి 14, ప్రభాతవార్త :** అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తగిన విధంగా కానులకు ఇవ్వడం జరుగుతుందని టిపిసిసీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావు నగర్‌లో టీపీసీసీఎస్ఎండీ ప్రధాన కార్యదర్శి ఎమ్‌డీ వాజిద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులకు కానుకలను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రజా పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయటం జరుగుతుందన్నారు. అనంతరం సబ్దార్ నగర్ బస్తీలో నాయకులు, కార్యకర్తలతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, త్రాగు నీరు సమస్యలు ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వివరించారు. త్వరితగతిన సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోయినుద్దీన్, విఠల్‌రెడ్డి, కనయ్య ముదిరాజ్, అబ్దుల్, మస్తాన్ రెడ్డి, ఇస్మాయిల్, బర్కత్ అలీ, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**నార్సింగి, మార్చి 14 ప్రభాతవార్త :** మంచిరేవుల వద్ద ఉన్న చెట్లపొదల్లో గుర్తు తెలియని మహిళ మృతదేహంను శుక్రవారం నార్సింగి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని మంచిరేవుల గ్రామం ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లో ఓ మహిళ మృతదేహం ఉందని అటుగా వెళ్తున్న వారు గుర్తించి నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మహిళ మృతదేహంను పరిశీలించారు. మృతురాలు 55–65సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉంటుందని, మృతదేహం పూర్తిగా కుళ్లిపోవడం వలన ముఖంను గుర్తించలేకపోతున్నామని తెలిపారు. మృతురాలి ఒంటిపై నారింజరంగు గీతలున్న పసుపురంగు చీర, పసుపు రంగు లంగ, బ్లౌజ్ ఉన్నాయని, మృతురాలికి సంబంధించిన వారుంటే నేరుగా నార్సింగి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిసిపి కాజల్‌సింగ్, అదనపు డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, ఏసీపీ కట్టా హరిప్రసాద్ తదితరులు

## ఉస్తాద్ భగత్‌సింగ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ట్రాఫిక్ ఆంక్షలు

**జూబ్లీహిల్స్, మార్చి 14, ప్రభాతవార్త :** ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ప్రీరిలీజ్ కార్యక్రమం నేపథ్యంలో 15న(నేడు) మధ్యాహ్నం 3 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు యూసుఫ్‌గూడ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ డిసిపి కాజల్ సింగ్ తెలిపారు. యూసుఫ్ గూడ మొదటి పటాలం ప్రాంగణంలో ఈ ప్రీ రిలీజ్ వేడుకలు ఉంటాయన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశమున్నందున వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. జానకమ్మతోట పార్కింగ్, సవేరా ఫంక్షన్ హాల్, మహ్మూద్ ఫంక్షన్ హాల్‌లో వాహనాల పార్కింగ్ ఏర్పాటుచేశామని, వాహనదారులు ట్రాఫిక్ సూచనలను గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

**ట్రాఫిక్ మళ్లింపులు ఇలా...**

– జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి కోట్లా విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం వైపు వచ్చే ట్రాఫిక్‌ను కృష్ణానగర్ జంక్షన్ వద్ద శ్రీనగర్ కాలనీ–పంజాగుట్ట వైపు మళ్లిస్తారు.

– మైత్రీవనం జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, మాధాపూర్ వైపు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడ బస్తీ వద్ద ఆర్బీఐ క్వార్టర్స్–కృష్ణానగర్ జంక్షన్–జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు మళ్లిస్తారు.

– మైత్రీవనం జంక్షన్ నుంచి బోరబండ బస్ స్టాప్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను సవేరా ఫంక్షన్ హాల్–కృష్ణకాంత్ పార్క్–జీటీఎస్ టెంపుల్– కళ్యాణ్ నగర్–మోతీనగర్ మార్గంలో బోరబండ బస్ స్టాప్ వైపు మళ్లిస్తారు.

– బోరబండ బస్ స్టాప్ నుంచి మైత్రీవనం జంక్షన్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను ప్రైమ్ గార్డెన్ కళ్యాణ్ నగర్–మిడ్‌ల్యాండ్ బేకరీ–జీటీఎస్ కాలనీ–కళ్యాణ్ నగర్ జంక్షన్–ఉమేష్ చంద్ర విగ్రహం యూ టర్న్–ఐసీఐసీఐ యూ టర్న్–మైత్రీవనం జంక్షన్ మార్గంలో మళ్లిస్తారు.

## పెండింగ్‌లో మెస్ బిల్లులు
## వెంటనే బడ్జెట్ విడుదల చేయాలి: ఎంపి ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్ మార్చి 14(ప్రభాతవార్త):** రాష్ట్రంలోని బీసీకాలేజీ హాస్టళ్ళ, గురుకులాల్లో మెస్, అద్దె, విద్యుత్ బిల్లులు తొమ్మిది నెలలుగా చెల్లించకపోవడంతో హాస్టళ్ల మూతపడే పరిస్థితి నెలకొందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో హాస్టళ్లలో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరించారు. గత 9 నెలలుగా మెస్ బిల్లులు, 5 నెలలుగా నిత్యావసర వస్తువుల బిల్లులు చెల్లించలేదు. దీంతో కాంట్రాక్టర్లు సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. కేవలం 8 రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే విద్యార్థులకు భోజనం పెట్టే పరిస్థితి లేదని వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని మెజారిటీ హాస్టళ్ల అద్దె భవనాల్లోనే ఉన్నాయి. 3 ఏళ్లుగా అద్దెలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలను ఖాళీచేయమని ఒత్తిడి చేస్తున్నారు. రెండేళ్లుగా విద్యుత్ బిల్లులు బకాయి ఉండటంతో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీనివల్ల పరీక్షలసమయంలో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. హాస్టళ్లలో పనిచేసే వర్కర్లకు రెండేళ్లుగా జీతాలు అందడంలేదు. మూడేళ్లలో రూ. 8 వేల కోట్ల కాలేజీ ఫీజుల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి, బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## సమాజానికి సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరిలో కలగాలి
### మాజీ డిజిపి గోపినాథ్‌రెడ్డి

**చిక్కడపల్లి మార్చి 14 ( ప్రభాతవార్త :** సమాజానికి సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరిలో కలగాలని మాజీ డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ డాక్టర్ సి.ఎన్. గోపినాథ్‌రెడ్డి అన్నారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభ కళాదీక్షితులు కళావేదికలో నివాన్షి సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ సి.గోపినాథరెడ్డి ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ సమాజానికి సేవచేయాలనే తపనతో భాస్కర్ ఈ సంస్థను స్థాపించారని కొనియాడారు. ప్రముఖ సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ గతంలో ఆంగ్ల దినపత్రికలో పని చేసిన అనుభవంతో భాస్కర్ సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం సేవా సమ్రాట్ పురస్కారాలను కేహెచ్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.హరినారాయణరెడ్డికి, సంఘ సేవకుడు విక్రమ్‌రెడ్డికి అతిథులు అందజేశారు. కార్యక్రమంలో వై.వి.సుబ్బారావు, కొత్తూరు లక్ష్మయ్య, రమణాచారి, మల్లాది విష్ణు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా సంజయ్, బి. శ్రీనివాస్, వరప్రసాద్, కోటేశ్వరరావు, తదితరులు ఆలపించిన గీతాలు శ్రోతలను అలరించాయి.

## ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

**సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు లొంగిపోయారని ఆరోపిస్తూ అనేక మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బషీర్‌బాగ్ చౌరస్తాలోని డా.బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమై అబిడ్స్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం వరకు కొనసాగింది. కార్యకర్తలు పెద్దఎత్తున బ్యానర్లు, ప్లకార్డులు చేబూని నిరసనప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పారీ నాయకుడు మోత్ రోహిత్‌ముదిరాజ్ మాట్లాడుతూ తన కారణంగానే భారత్–పాక్‌ల మధ్య యుద్ధం ముగిసిందని, ట్రంప్ ప్రకటన చేసినా మోదీ మాట్లాడకుండా ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. 30 రోజుల్లో రష్యాతో ఆయిల్‌ను కొనుగోలు చేసుకోవాలని ట్రంప్ అనుమతి ఇస్తున్నారని, ఇది మోదీ–ట్రంప్‌ల మధ్య ఉన్న అంతర్గత ఒప్పందాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. మోదీపై వస్తున్న ఆరోపణలను నిరూపించుకోవాలని, లేని పక్షంలో పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అద్దెకు తీసుకున్న కారు పక్క రాష్ట్రంలో అమ్మిన నిందితులు

వివరాలు వెల్లడిస్తున్న ఓయూ డివిజన్ ఏసీపీ జి.జగన్

**హైదరాబాద్, మార్చి 14 ప్రభాతవార్త**

అద్దెకు తీసుకున్న ఓ వ్యక్తి కారును పొరుగు రాష్ట్రంలో అమ్మిన సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శనివారం నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీ జి.జగన్, నల్లకుంట సిఐ కాసుల మారుతీ ప్రసాద్, అడ్మిన్ ఎస్సై కుమ్మరి వరలక్ష్మితో కలిసి వివరాలు వెల్లడించారు. విద్యానగర్‌లో నివాసం ఉండే వ్యాపారి నాగలింగేశ్వర్‌రెడ్డి మహేంద్ర ఎక్స్ యూవీ (టీజీ3221236) అనే కారును 2025 లో కొనుగోలు చేశారు. కాగా ఈ కారును లాంగ్ డ్రైవ్ ద్వారా అద్దెకు ఇవ్వడం ప్రారంభించాడు. చాంద్రాయణగుట్ట, హఫీజ్ బాబానగర్‌కు చెందిన మహ్మద్ ఆసిఫ్ (28) గత నెల 25న ఆ కారును అద్దెకు తీసుకున్నాడు. నాలుగు రోజులు గడిచినా కారుని తిరిగి ఇవ్వలేదు. దీంతో కారు యజమాని నాగలింగేశ్వర్‌రెడ్డి ఈ నెల 2వ తేదిన నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వివిధ కోణాల్లో ధర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో లాంగ్ డ్రైవ్‌లో తీసుకున్న కారు రాజస్థాన్‌లో ఓ వ్యక్తికి విక్రయించినట్టు కనుగొన్నారు. వెంటనే క్రైమ్ బృందం అక్కడికి వెళ్లి ఆరాతీయగా ఆ కారును అద్దెకు తీసుకున్న ఆసిఫ్ తన స్నేహితులు ఫలక్‌నుమాకు చెందిన డ్రైవర్ మహ్మద్ వాసమ్(35), బాలాపూర్ డ్రీమ్ సిటీకి చెందిన విద్యార్థి ఖాజా జబిఉద్దీన్(20), బాబానగర్‌కు చెందిన డాటా ఎంట్రీ ఆపరేటర్ షేక్ జాఫర్ అహ్మద్ అలియాస్ ఫైజల్(29), మరోవ్యక్తి ఉజెర్‌తో కలిసి ఆ కారును రాజస్థాన్, సీబర్‌జిల్లా గ్రామ్ ఇండోర్లో పెయింటింగ్ డెంటింగ్ వర్క్చ చేసే ప్రభు దయాల్ సైని(28)కి రూ.2,10లక్షలకు విక్రయించినట్టు నిర్ధారణ అయింది. కాగా ఆ కారును కొనుగోలు చేసిన ప్రభు దయాల్ సైని తన వద్ద స్క్రాప్ కోసం వచ్చిన అదే కంపెనికి చెందిన సేమ్ కలర్ కారు నంబర్ ప్లేట్(యూపీ16సీడీ3717)ను తాను కొనుగోలు చేసిన కారుకు అమర్చాడు. ఆ తర్వాత ఆ నంబర్ పైనే ఫాస్ట్ ట్యాగ్ తీసుకున్నాడు. తీగలాగితే దొంక కదిలిన చందంగా ఆరా తీయగా కారును అద్దెకు తీసుకున్న ఏ2 ఆసిఫ్‌తో పాటు, కారును కొనుగోలుచేసిన ఏ1 ప్రభుదయాల్ సైనీ, 24 మహ్మద్ వసీమ్, ఏర్ ఖాజా జబే ఉద్దీన్, ఏ6 షేక్ జాఫర్ అహ్మద్ అలియాస్ ఫైజల్లను మేడ్చల్ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి కారు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఏ2 ఉజైర్ పరారీలో ఉన్నాడు. నిందితులను శనివారం సాయంత్రం కోర్టులో హాజరుపర్చగా న్యాయ మూర్తి వారికి రిమాండ్ విధించారు. ఈ కేసులో నింధితులపై గతంలో ఏదైన నేర చరిత్ర ఉందా అనే విషయంలో నల్లకుంట పోలీసులు కేసును మరింత లోతుగా ధర్యాప్తు చేస్తున్నారని ఏసీపీ జగన్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 349 OF 2026
Between:
Smt. Aruna Patil & Ors.
...Plaintiff
And
The Mandal Revenue Officer& Anr
...Defendants
NOTICE
To
Defendant No. 2
All Concerned
Please take notice that the above-named Plaintiffs have filed the above Legal heir Suit seeking for Declaration of Legal Heirs of late Mohan Patil died on 01.06.2025 and the same is posted on 13.04.2026 for the appearance of the parties who intend to raise objections, if any, for the above claim, therefore, you are hereby requested to make it appear on 13.04.2026 at 10.30 am either by yourself or through your counsel before the Hon'ble XX Junior Civil Judge, City Civil Court at Hyderabad, failing which, the matter will be heard and decided in accordance with law.
(BY THE ORDER OF THE COURT)
ABHISHEK AGARWAL
Advocates
# 3-6-305/8, 1st Floor, Avanthinagar, Basheerbagh, Hyderabad-29
Cell: 9000111106

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDIPALLY
O.S. No. 136 of 2026
Between:-
1. Miss. Angelina Agnes Shetty D/o Late Mr. Surendar Shetty Aged about 38 year, Occ: Private Employee, R/o 4-7-7/12, Annapurna Colony, Raghavendra Nagar, Nacharam, Uppal Mandal, M M District-500076
2. Miss. Hazel Mary Shetty D/O Late Mr. Surendar Shetty, aged about 33 years, Occ: Private Employee, R/o Flat No.813, Muppa Akshaja Insignia, Narsing-500089, T.S., Plaintiff No.1 Represented by Plaintiff No.2 Miss. Hazel Mary Shetty D/O Late Mr. Surendar Shetty, aged about 33 years, Occ: Private Employee, R/o Flat No.813, Muppa Akshaja Insignia, Narsing-500089, T.S.
....Plaintiffs
AND
1. The Tahsildhar Mandal Revenue Office, Uppal Mandal, Office of the Tahsildhar, Uppal Mandal, 2-1-94/3, 163, National Highway, Venkateswara Colony, Vijayapuri Colony, Uppal, Hyderabad-500039
2. All Concern
..Defendants
This is to inform the general public that the plaintiffs have filed the above suit for declaring themselves and obtaining the Legal Heirs status of Late Mrs. Clotilda Antonette expired on 15-05-2023. Any person having any objection may appear before the above Honorable Court on 04-05-2026 at 10.30 am either in person or through your counsel with material papers if any.
(BY ORDER OF THE COURT)
Sd/- N.VIMAL KUMAR JAIN
ADVOCATE
Off: 3-4-218, Kachiguda, Hyderabad
Mobile: 09396537756.

కంటోన్మెంట్ వాణి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## సమస్యల పరిష్కారానికి కంటోన్మెంట్ వాణి

### ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లి షెనాయ్ మున్సిపల్ గ్రౌండ్‌లో మోండా డివిజన్ ప్రజలకు కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మారేడ్‌పల్లి షెనాయ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేయనున్న వాణికార్యక్రమ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి మోండా డివిజన్ వాణి బ్రోచర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాణి కార్యక్రమంలో తెలియజేయవచ్చన్నారు. జిహెచ్ఎంసి, రెవెన్యూ, జలమండలి, సివిల్‌సప్లయ్, పోలీస్ విభాగాల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు అర్.డి నాగేశ్‌యాదవ్, నాయకులు బద్రి నాథ్ యాదవ్, సి.సంతోష్‌యాదవ్, చిర్రబోయిన వైష్ణవియాదవ్, సురవి శ్యాంసుందర్‌రెడ్డి, గణేష్ దేవాలయం చైర్మన్ అరవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే....**

**కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త:** పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, డాక్టర్లు ముందుకు రావాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మోండా డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేత సి.బద్రినాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం వెస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ విభాగాల డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## కంటోన్మెంట్ బోర్డుకు నిధులు విడుదల చేయాలి

రక్షణశాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త:** ఆదాయ వనరులు తగ్గడంతో కంటోన్మెంట్ బోర్డు దివాలా తీస్తుందని, అందుకు బోర్డు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ రక్షణ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రను శనివారం బోర్డులో కలిసి వినతిపత్రం అందజేశారు. 2009-11 మధ్య కాలంలో సిఈఓగా పనిచేసిన రవీంద్ర ఉన్న సమయంలో తాను బోర్డు ఉపాధ్యక్షుడుగా పని చేసి ఆనాటి పరిస్థితులపై చర్చించారు. అప్పట్లో మంచినీటి కోసం ఏటా 27 కోట్లు వచ్చించినప్పటికీ 110 కోట్లు మిగులు బడ్జెట్ ఉండేదని గుర్తు చేశారు. సర్వీస్ ఛార్జీలు విడుదల కాకపోవడంతో భారీ నిధుల కొరత ఏర్పడిందన్నారు. అక్ట్రాయ్ టోల్ టాక్స్‌రద్దు కావడంతో బోర్డుకు భారీ నష్టం ఏర్పడిందని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై అధికారులతో సమిక్షించి చర్యలు తీసుకుంటామని పీడి రవీంద్ర హామీ ఇచ్చారు.

## డిప్లమా హోల్డర్లు అభివృద్ధి చెందాలి : యోగితా రాణా

ప్రజాపాలన ప్రగతిప్రణాళిక జ్యోతి ప్రజ్వలనచేస్తున్న యోగితా రాణా

**అడ్డగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న డిప్లమా హోల్డర్స్ విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ శ్రీదేవసేనలు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కోర్సులలో డిప్లమా పూర్తిచేసుకున్నవారు వారికి అందిస్తున్న ప్లేస్‌మెంట్‌లో ప్రతిభకనబర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ పుల్లయ్య, ఎలక్ట్రానిక్స్‌కళాశాల ప్రిన్సిపాల్ రామెహన్ రెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సువర్ణలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అపాయింట్‌మెంట్‌ను అందజేశారు.

## ఘనంగా రైటర్స్ మీట్ రజతోత్సవం

**జూబ్లీహిల్స్, మార్చి 14 ప్రభాతవార్త :** రచయితలు సమాజానికి దారి చూపించే మార్గ దర్శకులని వారిని గౌరవించాల్సిన బాధ్యత అందరి పై ఉందని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి అన్నారు. డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివ ర్సిటీ, తెలుగుశాఖ కళల విభాగం ఆధ్వర్యంలో రచయితల సంఘం రజతోత్సవం సందర్భంగా రైటర్స్ మీట్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. రచయితలు, ప్రజలు తమ అభి ప్రాయాలను స్వేచ్ఛగా మాట్లాడుకునేందుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ వేదికగా ఉంటుందన్నారు. ఈ సంఘం స్థాపించి ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుపుకునే వేడుక రజతోత్సవంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ భాగస్వామి కావడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన వక్త ప్రఖ్యాత రచయిత అల్లం రాజయ్య మాట్లా డుతూ విరసం లాంటి ప్రగతిశీల సంస్థల మూలంగానే డెమోక్రటిక్ స్పేస్ కోసం రైటర్స్‌మీట్ సంస్థ ఏర్పడిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మాతృ బాషకు సంక్షోభ కాలం నడుస్తోందిని, ఈ సంక్షోభ కాలాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారాలు సూచించే విధంగా రచనలు చేయడానికి ఈ సదస్సు గొప్ప అవకాశం కల్పిస్తుందన్నారు. దక్షి ణాది రాష్ట్రాలలోని తెలుగు రచయితలను ఒకచోట చేర్చి, తెలుగు సాహి త్యానికి కొత్త దిశను చూపుతుందిని పేర్కొంటూ కార్యక్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత ఖదీర్ బాబు, ప్రఖ్యాత పాత్రికేయులు, సంపాదకులు డా. కె. శ్రీనివాస్, రచయిత వీక్షణం ఎడిటర్ఎన్. వేణ ుగోపాల్, ప్రఖ్యాత రచయితలు ఎల్.వి. రెడ్డి, కె.ఎన్ మల్లీశ్వరీ, కుప్పిలి పద్మ, బి. ఎస్. రాములు, ఎన్. రజని, వాసిరెడ్డి నవీన్, పలువురు కథకులు, పలు రాష్ట్రాల నుంచి రచయితలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మీట్ వేడుకల్లో పాల్గొన్న రచయితలు, వర్సిటీ ఆచార్యులు

# నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

### సిఎంసి కమిషనర్ సృజన

అధికారులకు సూచనలు చేస్తున్న సిఎంసి కమిషనర్ జి.సృజన

**హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త:** నిర్మాణవ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని సిఎంసి కమిషనర్ జి.సృజన అన్నారు. ఈమేరకు శనివారం గచ్చిబౌలి ప్రాంతంలోని ఐకియా- మీనాక్షి డిలైట్ రోడ్డు మార్గంలో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. రోడ్డు వెంట రెండు చోట్ల గుర్తించిన డెబ్రిస్ గుట్టలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, రంగారెడ్డి ఆర్డీఓ, అసిస్టెంట్ డైరెక్టర్ (మైన్స్) రంగారెడ్డి, ఐఎఎల్ఏ జోనల్ మేనేజర్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మాధాపూర్ డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం), రాంకీ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు కలిసి సంయుక్తంగా పర్యటించారు. రోడ్డు వెంట పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను త్వరితగతిన తొలగించి ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం, అనంతరం ఆ ప్రదేశాన్ని సరైన విధంగా వినియోగించే అవకాశాలపై అధికారులతో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గచ్చిబౌలి ప్రాంతంలో రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డెబ్రిస్ తొలగింపును త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. తర్వాత ఎన్ఏసీ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనితీరును పరిశీలించారు. అసిస్టెంట్ కమిషనర్ (శానిటేషన్)తో కలిసి ఇళ్లనుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించడం, వర్గీకరించడం వంటి ప్రక్రియలను సమీక్షించారు. ఈ సందర్భంగా ట్రైడెంట్ హైదరాబాద్ సంస్థ 250 కిలోల బల్క్ ఈ-వేస్ట్‌ను అందజేసినందుకు కమిషనర్ వారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కేంద్రంలో ఈ-వేస్ట్ సేకరణ, నిల్వ, నిర్వహణ విధానాలను పరిశీలించిన కమిషనర్ ఇళ్లలో ఉపయోగించని ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిపొందిన కేంద్రాల ద్వారా మాత్రమే ఇచ్చేలా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఈ-వేస్ట్ శాస్త్రీయ నిర్వహణ అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.

ఉమెన్ వరల్డ్‌రికార్డ్‌ను రమ్యకు అందజేస్తున్న రమణారావు, సుధీర్‌రెడ్డి

## రాగరమ్య ఉమెన్ వరల్డ్ రికార్డ్ కైవసం

**రవీంద్రభారతి, మార్చి 14 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ రాగరమ్య సంస్థ ప్రతిష్టాత్మకంగా మహిళామణులతో మహిళా మణిహారం శీర్షికన నిర్వహించిన పలు సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలతో ఉమెన్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకుంది. ఇందులో భాగంగా స్త్రీలు తమ సంప్రదాయ కట్టుబొట్టు వస్త్రాలంకరణ వైవిధ్య ప్రదర్శనలతోపాటు చిన్నారి కళాకారులచే కూచిపూడి నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, అన్నమాచార్య కృతులు, జానపద నృత్యాలు విచ్చేసిన అశేష ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అంధ విద్యార్థుల సినీగీతాల ఆలాపన, చిన్నారుల ఫాన్సీడ్రెస్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అబ్బురపరిచాయి. ముఖ్యంగా ప్రవాస భారతీయురాలు ఇషా కూచిపూడి నృత్య విన్యాసాలు నేత్రపర్వం కావించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్ కె.వి.రమణారావు, ఆత్మీయ అతిథులు సుధీర్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు రమ్య తదితరులతో కలిసి మహిళా మణిహారం ప్రదర్శనల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారి కళాకారులను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

## 14న బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు, సభ

మాట్లాడుతున్న పిడమర్తి రవి

**సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** ఏప్రిల్ 14వ తేదీన మూడు డిమాండ్లతో బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు, సభ నిర్వహిస్తున్నామని మహనీయులు జయంతి ఉత్సవాల కమిటీ తెలిపింది. 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు బషీర్‌బాగ్‌లోని డా.బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి సచివాలయం సమీపంలోని 125 అడుగుల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహిస్తున్నామని జయంతి ఉత్సవాల కమిటీ ముఖ్య ప్రతినిధి పిడమర్తి చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, ఎస్సీలకు 20 శాతం, బిసిలకు 42 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్‌గా కొండల శ్రీనాధ్‌రావు, అధ్యక్షుడిగా ఎం.డి.రహీం, కన్వీనర్‌గా చందునాయక్, మహిళా ఛైర్మన్‌గా కోట ఉషారాణి, కన్వీనర్‌గా వరలక్ష్మి, విద్యార్థి జెఏసి ఛైర్మన్‌గా బోరెల్లి సురేష్, కన్వీనర్‌గా జోగు రమేష్, యూత్ కన్వీనర్‌గా నక్కా మహేష్, అధ్యక్షుడిగా రింగు రాంబాబులను పిడమర్తి రవి నియమించారు.

## గోల్నాకలో రంజాన్ తోఫా పంపిణీ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రంజాన్ పండుగ పురస్కరించుకుని అంబర్‌పేట్ నియోజకవర్గం, గోల్నాక డివిజన్‌లోని మసిజద్ కరీమా ఒమర్జ (జిందా మస్జిద్), మస్జిద్ ఇ గుల్జార్ ఇబ్రహీం ఓ ఇస్మాయిల్ (క్వాద్రి బాగ్ మస్జిద్) వద్ద రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంకు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై, ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసి, అర్హులైన కుటుంబాలకు రంజాన్ తోఫా ప్యాకెట్లు అందచేశారు.

తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బీజేఆర్‌నగర్‌లో సమస్యల గురించి తెలుసుకుంటున్న జలమండలి అధికారులు

## బిజెఆర్‌నగర్‌లో పర్యటించిన జలమండలి అధికారులు

**జూబ్లీహిల్స్, మార్చి 14, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్ బిజెఆర్‌నగర్ ప్రాంతంలో తక్కువ ఒత్తిడితో తాగునీటి సరఫరా కావడంతో పాటు మురుగు నీరు పొంగిపొర్లడం తదితర సమస్యలపై స్థానికుల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులు శనివారం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు జలమండలి ఫిల్మ్‌నగర్ ఇన్‌చార్జ్ మేనేజర్ అభిషేక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బీజేఆర్ నగర్‌కు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ నగర్ 18 బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావుతో కలిసి అధికారులు పలు ప్రాంతాలను సందర్శించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా ఒత్తిడి పెంచడం, మురుగు నీటి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ కమిటీ నాయకులు యాదగిరి, కృష్ణ, డాక్టర్ నర్సింహ, శ్యామ్, ప్రభాకర్, ధనమ్మ, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్వర్ ఉల్ ఉలూం ఇన్‌స్టిట్యూషన్స్ కార్యదర్శి నవాబ్ మహబూబ్ అలంఖాన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి నవాబనముజాహిద్ అలంఖాన్ స్పష్టం చేశారు. శనివారం అంబర్‌పేట ఏ.కే.ప్లాజా ఫంక్షన్ హాల్‌లో రంజాన్ పండుగ సందర్భంగా నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో మహిళలకు నిత్యావసర సరుకులు, చీరలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కవులు, కళాకారులకు ఉగాది పురస్కారాలు అందజేస్తాం

**సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త:** శ్రీపరాభవ నామ తెలుగు సంవత్సరం ఉగాది-2026 పండువ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలలోని జిల్లాల్లో మారుమూల గ్రామాలు, పట్టణాలలో మట్టిలో మాణిక్యాలా ్లగా దాగిఉన్న కవులు, కళాకారులు, రచయితలు, విద్యావంతులు, ఉపాధ్యా యులు, మేధావులు, వైద్యులు, సమాజ సేవకులు, జర్నలిస్టులు, ఆధ్యాత్మిక వేత్తలు తదితరుల ప్రతిభ, సేవలను గుర్తించి ఉగాది పురస్కారాలతో ఘనం గా సత్కరించనున్నామని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 ఎ పేరిట ఉగాది పురస్కారాలు అందజేయనున్నామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్లబ్ ప్రతినిధులు లయన్ పి.రమేష్‌చంద్రబాబు, లయన్ పి.ఉమాశంకర్, లయన్ డా.ఇ.ఎస్.సూర్యనారాయణ మాష్టారు మాట్లాడుతూ ఈ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ సభ కార్యక్రమం ఈ నెల 29న ప్యారడైజ్ సర్కిల్ సమీపంలోని లయన్స్ భవన్‌లో జరుగుతుంద న్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 ఎ గవర్నర్ డా.జి.మహేందర్‌కుమార్ రెడ్డి పాల్గొంటారని వారన్నారు. ప్రతిభావంతుల పురస్కారాల ఎంపిక కొరకు వారి సేవలను, ప్రతిభలను తెలియజేసే సర్టిఫికేట్ ్స, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాల సర్టిఫికెట్స్ ఫోటోలు, జిరాక్స్ కాఫిలతోపాటు 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలను జతచేసి ఈ నెల 20వ తేదీ లోగా తమ కార్యాలయానికి పంపాలని కోరారు. మిగిలిన వివరాల కోసం 965234 7207 లో సంప్రతించాలని వారు విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న రమేష్‌చంద్రబాబు

# 23 నుంచి రిలే నిరాహార దీక్షలు

రిలే నిరాహార దీక్షల సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వనం శాంతి కుమార్, ఎంవీ రమణ

**చిక్కడపల్లి, మార్చి 14 ( ప్రభాతవార్త) :** చేనేత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 23, 24, 25 తేదీల్లో నగరంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. దీక్షలకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ.. నేతన్న భరోసా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి రెండేళ్లు గడిచినా అతీగతీ లేదని విమర్శించారు. త్రిఫ్ట్ పథకంలో కార్మికులు తమ వాటా డిపాజిట్ చేస్తున్నా, ప్రభుత్వం మాత్రం రెండు నెలలకే పరిమితమైందని మండిపడ్డారు. జియో ట్యాగ్ ఉన్న కార్మికులు మరణిస్తే అందించే రూ. 5 లక్షల బీమా ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు 13 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో వ్యవస్థ కుప్ప కూలుతోందని, తక్షణమే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రుణమాఫీ చేయాలి, 202627 రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ. 2,000 కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి రూ. 2,000 కోట్లు కేటాయించాలి, నిధుల సాకుతో పథకాలను ఆపడం సరికాదని, ఉపాధి కోల్పోతున్న నేతన్నలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.వి. రమణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి తదితరులు పాల్గొన్నారు.

### మెహదీపట్నం రైతు బజార్, బస్ స్టాప్ వద్ద

## స్కైవాక్ నిర్మాణ పనులు..ట్రాఫిక్ మళ్లింపులు

**మెహిదీపట్నం, మార్చి 14, ప్రభాతవార్త :** మెహదీపట్నం రైతు బజార్, బస్ స్టాప్ వద్ద చేపట్టిన స్కైవాక్ నిర్మాణ పనుల దృష్ట్యా, ట్రాఫిక్ రద్దీని నివారించడంతోపాటు రాకపోకలు సజావుగా సాగేందుకు దారి మళ్లింపులను చేపట్టడం జరిగిందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి.జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకల మళ్లింపు వివరాలను వెల్లడించారు. మెహదీపట్నం రైతు బజార్ వద్ద వాహనాల రాకపోకలను ఈనెల 14 మరియు 15వ తేదీలలో శనివారం అర్ధరాత్రి 12:00 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటాయన్నారు.

**ట్రాఫిక్ మళ్లింపులు... ప్రత్యామ్నాయ మార్గాలు:**

టోలిచౌకి, లంగర్ హౌస్ మరియు అత్తాపూర్ నుండి నానల్‌నగర్ రేతిబౌలి మీదుగా మాసబ్ ట్యాంక్ వైపు వెళ్లే వాహనాలు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిలర్ నంబర్ 23 వద్ద ఎదురుదిశలోకి మళ్లించడంతో ఇవి తిరిగి పిల్లర్ నంబర్ 4, 5 వద్ద సాధారణ మార్గంలోకి చేరుకోవచ్చు అన్నారు. మాసబ్ ట్యాంక్, ఎన్ఎండిసి, ఎస్.డి. ఐ హాస్పిటల్ నుండి రేతిబౌలి నానల్ నగర్ వైపు వెళ్లే వాహనాలు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 2 మరియు 3 (అజీజియా మసీదు) వద్ద మెరాజ్ కేఫ్ మీదుగా కుడి వైపునకు మళ్లించడంతో ఇవి మెహదీపట్నం పిల్లర్ నంబర్ 15 వద్ద తిరిగి సాధారణ మార్గంలోకి వస్తాయన్నారు. వాహనదారులు ట్రాఫిక్ అప్‌డేట్స్ కోసం సోషల్ మీడియా వేదికలైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ, ఎక్స్ హ్యాండిల్ ను అనుసరించవలసిందిగా కోరారు. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే, సహాయం కోసం మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 కు కాల్ చేయాలని సూచించారు. నగర పౌరులందరూ పైన పేర్కొన్న ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని మరియు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ముస్లింలకు తోఫా కిట్ల పంపిణీ

**బేగంపేట, మార్చి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని యువ నాయకులు రాహుల్, అభిషేక్ అడపా అన్నారు. శనివారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున వచ్చిన ఈద్ తోఫా కిట్లను వారు పంపిణీ చేసారు. సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోట నీలిమ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒకటొకటిగా అమలు చేస్తుదన్నారు. 400 ఈద్‌కా తోఫా కిట్లను బేగంపేట డివిజన్ పరిధిలోని ఓల్డ్‌కస్టమ్స్, బ్రాహ్మణవాడీ. మాతాజీనగర్ తదితర బస్తీలకు చెందిన ముస్లింలకు అందజేసారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హనీఫ్‌ఖాన్, మునీర్‌ఖాన్, అల్తమాష్, నసీర్(అద్దు), ఆయూబ్, బబ్లూ, నవాజ్, ఇబ్రహీం, తస్లీం, జమీర్, జులేఖ, చంద్రకళ, రాధ పాల్గొన్నారు.

## సర్వమత సమానత్వమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

### కొలను హనుమంతరెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 4 ప్రభాతవార్త:** సర్వమత సమానత్వమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంతరెడ్డి ఆన్నారు. శుక్రవారం రాత్రి చింతల్ రాయల్ ప్యాలెస్ ఫంక్షన్ హాలు, ఎన్.ఆర్.గార్డెన్స్‌లో 24 మజీదుల ముస్లింలకు యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ముద్దాపురం శ్రీకాంత్‌గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన దావత్-ఇ-ఇఫ్తార్ విందుకు మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలంగౌడ్, కర్నె ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలను హనుమంతరెడ్డి మాట్లాడుతూ లౌకికవాద ప్రజాస్వామ్య దేశంలో అన్ని మాతాలు సమానమేనని చాటిచెప్పేందుకు రాహుల్‌గాంధీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమర్థవంతంగా పాలనను కొనసాగిస్తున్నారన్నారు. డాక్టర్ ముద్దాపురం శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ గాంధీనగర్,నందానగర్, చింతల్, ఐడిపిఎల్ తదితర ప్రాంతాలలోని 24 మజీద్ ముస్లింలకు ప్రత్యేక దావత్-ఇ-ఇఫ్తార్‌ను ఇవ్వడం కాంగ్రెస్ మైనార్టీలకు చేస్తున్న సంక్షేమాన్ని తెలియజేయాలన్నదే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మేడ్చెల్‌జిల్లా బిసిసంక్షేమసంఘ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు కె.ఎం.గౌరీష్, ఫిషరీస్ విభాగం మేడ్చల్ జిల్లా చైర్మెన్ మన్నె రాజు ముదిరాజ్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఎం.డి.ఖాజామియ, శివకుమార్, మైసిగారి శ్రీనివాస్, ముద్దాపురం ప్రదీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐడిపిఎల్‌నుండి గాంధీనగర్,నందానగర్, గుడెన్‌మెట్ తదితర 24మసీదులకు చెందిన ముస్లీంమైనార్టీలకు ఇఫ్తార్ విందును ఇచ్చినట్లు నిర్వాహకులు ముద్దాపురం శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

## ఆస్తి పన్ను బకాయిలపై చర్యలు..భవనాల జప్తు

**జీడిమెట్ల, మార్చి 14, ప్రభాతవార్త :** గాజులరామారం సర్కిల్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో ఆస్తిపన్ను చెల్లించని కొన్ని భవనాలను అధికారులు శనివారం జప్తుచేశారు. ఈ కార్యక్రమంలో టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్న భవనాల యజమానులు తక్షణమే పన్ను చెల్లించాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ సూచించారు. లేకపోతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చెత్తను తొలగించాలి..

**బేగంపేట, మార్చి 14, ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే చెత్తకుప్పలు పేరుకుపోకుండా ఎప్పటి కప్పుడు తొలగించాలని కాంగ్రెస్ యువ నాయకులు అభిషేక్ అడపా పిలుపునిచ్చారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కాలనీలో కొంత కాలంగా చెత్తకుప్పలు పేరుకుపోయి ఉన్న విషయాన్ని గమనించిన అభిషేక్ కాలనీ వాసులతో చర్చించి ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ శానిటేషన్ డీ ఈ వెంకటేష్ దృష్టికి తీసికెళ్లారు. స్పందించిన డీఈ వెంటనే సిబ్బందిని రంగంలోకి దింపారు. శనివారం కాలనీకి వచ్చిన జీ హెచ్ఎంసీ సిబ్బందికి స్థానిక టీక్వాండో బృందం సభ్యులు, కాలనీ వాసులు సహకరించి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నగేష్,గిరిధర్ గోపాల్,రవి,శానిటేషన్ సిబ్బంది,టీక్వాండో బృందం సభ్యులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ రమణాచారి

**చిక్కడపల్లి, మార్చి 14 (ప్రభాతవార్త) :** సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం (ఇట్కలా) 31వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర పూర్వ ప్రభుత్వ సలహాదారులు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కె.వి. రమణాచారి కి అభినందన సత్కార సభ శనివారం ఇట్కలా సంస్థ అధినేత, సంస్కృతి రత్న డాక్టర్ కె. ధర్మారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని, ఇట్కలా సంస్థ రూపొందించిన సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాల వివరణాత్మక పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇట్కలా సంస్థ అధినేత, సంస్కృతి రత్న డాక్టర్ కె. ధర్మారావు మాట్లాడుతూ, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు రమణాచారి గారు అందిస్తున్న స్ఫూర్తి అజరామరమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి పి. మధు, భారతీయ రైల్వేల జాతీయ నాయకుడు పి. యుగంధర్, ప్రముఖ నటుడు, రచయిత మంత్రి భుజంగరావు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల హైదరాబాద్ జిల్లా మెడికల్ క్యాంపుల సంధానకర్త కె.వి. భానుమూర్తి, తెలుగు కళలను, సాహిత్యాన్ని భావితరాలకు అందించడంలో ఖఇట్కలాఖ సంస్థ చేస్తున్న కృషిని డా. రమణాచారి అభినందించారు.

## ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి

**నార్సింగి, మార్చి 13 ప్రభాతవార్త :** ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరంద పేర్కొన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిసి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈవేస్ట్ కలెక్షన్ డ్రైవ్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్‌సి మంద మకరంద ముఖ్య అతిథిగా విచ్చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యావంతులు పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా చేయాలన్నారు. మనం నిత్యం వాడే మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, చార్జింగ్ వైర్లు, టీవీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పాడైపోతే వాటిని ఈ వేస్ట్ డ్రైవ్‌లో ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల తరువాత అంతే భారీ ఎత్తున ఎలక్ట్రానిక్ వస్తువులు పర్యావరణంకు ముప్పు కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావంతులంతా ఈ విషయంను గుర్తుంచుకొని ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కేంద్రాల వద్ద అందజేయాలని సూచించారు. పర్యావరణంను కాపాడుకుంటే భావి తరాల మనుషులు, ఇతర జీవరాశుల మనుగడ ఉంటుందని, లేదంటే కష్టతరతమవుతుందన్నారు. అందరూ బాధ్యతగా పర్యావరణంను కాపాడుకోవాలని జెడ్‌సి మంద మకరంద సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి

### రాష్ట్ర బిఎస్‌పి అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ పిలుపు

సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:

సభా ప్రాంగణాన్ని పరిశీలించి రాజ్యాధికార యుద్ధభేరి వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్‌లో సిరిపురం యాదయ్య మున్సిపల్ మైదానంలో ఆదివారం సాయంత్రం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహుజన రాజ్యాధికార యుద్ధభేరి మహా సభ ఏర్పాట్లను తెలం గాణ రాష్ట్ర బిఎస్‌పి సారథి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ పరిశీలించారు. మాన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతిని పురస్కరించుకొని హలో బహుజన.. ఛలో బడంగ్‌పేట్ పిలుపుతో జరిపే ఈ బహుజన రాజ్యాధికార యుద్ధ భేరి విజయవంతం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం శేఖర్ మహేశ్వరం నియోజ కవర్గ బిఎస్‌పి ఇంఛార్జి కేతావత్ బహుగుణ తదితరులతో కలిస సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిఎస్‌పి అధ్యక్షునిగా తాను పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఈ సభకు బహుజన సమాజానికి చెందిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సాను భూతిపరులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిహెచ్‌ఎంసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగానే ఉండాలి: కెఎల్‌ఆర్

సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. జిహెచ్‌ఎంసిలో కొత్తగా ఏర్పడిన బడంగ్‌పేట్ సర్కిల్‌కు చెందిన బడంగ్‌పేట్, నాదర్‌గుల్ గ్రామాల సీనియర్ దళిత నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు గుడ్ల శ్రీనివాస్, పుట్టగళ్ళ జగన్‌లు ఆదివారం కెఎల్‌ఆర్‌ను కలిసారు. ఈ సందర్భంగా వారు డివిజన్లలో పార్టీ పరిస్థితి, ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులతో పాటు పలు అంశాలపై ఆయనతో చర్చించారు. అదే విధంగా జిహెచ్‌ఎంసి ఎన్నికల గురించి కూడా వారు మాట్లాడారు. ఈ మేరకు స్పందించిన కెఎల్‌ఆర్ డివిజన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం చేస్తూ కాంగ్రెస్‌కు పేరు తేవాలని ఆయన సూచించారు.

కెఎల్‌ఆర్‌ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ దళిత నాయకులు గుడ్ల శ్రీనివాస్, పుట్టగళ్ళ జగన్

## క్షేత్ర స్థాయిలో పార్టీకి పని చేసే క్యాడర్‌కు అండగా ఉంటా: శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలంగాణ బిజెపి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ సారథి రామచందర్‌రావు ప్రకటన మేరకు రాష్ట్ర స్థాయిలో పదవికి నియామకం అయిన సందర్భంగా శంకర్‌రెడ్డి స్వగ్రామం బాలాపూర్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రామిడి శేఖర్‌రెడ్డి, సంబే రవికుమార్, పెద్దింటి సుధాకర్, నాలిక సూర్యప్రకాశ్, మునగాల ప్రభాకర్‌రెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, శ్యామా వినోద్‌బాబు తదితరులు ఆయనను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తానని అన్నారు. ఎల్లప్పుడూ వారికి అండగా ఉండి పార్టీ అభివృద్ధి విషయంలో దిశా నిర్దేశనం చేస్తానని శంకర్‌రెడ్డి వెల్లడించారు.

తెలంగాణ బిజెపి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

## లార్డ్స్ పాఠశాలల్లో సులభతర వినూత్న విద్యాబోధన: వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థుల ప్రదర్శనాంశాలను పరిశీలించిన లార్డ్స్ గ్రూపు పాఠశాలల వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త:** లార్డ్స్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సులభతరంగా ప్లే వే మెథడ్ పద్ధతిలో వినూత్న విద్యాభ్యాసాలు చేయిస్తూ వారి ప్రగతికి బాటలు వేస్తున్నామని లార్డ్స్ గ్రూపు పాఠశాలల వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ లార్డ్స్ పాఠశాలలో ఎలూసియం పేరిట ఏర్పాటు చేసిన విద్యా సంవత్సర నివేదిక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతుల వారీగా విద్యార్థులకు జరిగిన విద్యాబోధన ప్రగతి, విజ్ఞాన ప్రదర్శనను ఆయన పరిశీలించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లార్డ్స్ గ్రూపు పాఠశాలల ఆధ్వర్యంలో క్రీడో, క్రిసలీస్, ఎలూసియం తదితర విధానాల పేరిట ప్రత్యేక విద్యాబోధన చేయడం విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటున్నదని అన్నారు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీయడమే లక్ష్యంగా జరిగే కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప పర్యవేక్షణలో అన్ని పాఠశాలలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంఛార్జి రేఖాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఈ-వేస్ట్ సేకరణ స్పెషల్ డ్రైవ్

సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జిహెచ్‌ఎంసి శంషాబాద్ జోన్ పరిధిలో బడంగ్‌పేట్ సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ సేకరణ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బడంగ్‌పేట్ డివిజన్-61లోని బడంగ్‌పేట్ జీవా యూత్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని డిసి సరస్వతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగాల పలువురు తమ ఇళ్ళ నుండి పాడైన పనికిరాని ఎలక్ట్రానిక్ పరికరాలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు తదితర వాటిని డిసి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సరస్వతి మాట్లాడుతూ పాడైన ఎలక్ట్రానిక్, కంప్యూటర్ వస్తువులను, పరికరాలను రోడ్లపై వేయకుండా జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలకు అందజేయాలని కోరారు. వీటిని రీసైక్లింగ్ ఏయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గంగా ప్రసాద్, వంకాయల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కమీషనర్ సరస్వతికి పాడైన ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సామాగ్రిని అందజేస్తున్న ప్రజలు



బిజెపి సీనియర్ సిటిజన్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన సుభాష్ చందర్జీని సన్మానిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి (సైదాబాద్, ప్రభాతవార్త)

# బిజెపిలో బిఆర్ఎస్ నేత వంటేరు నర్సింహారెడ్డి ,పలువురు చేరిక

సరూర్‌నగర్, మార్చి 14 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిహెచ్‌ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని జిల్లెలగూడ డివిజన్-59కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, పాత మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీస్ అసోసియేషన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి బిజెపిలో చేరారు. ఆయనతో పాటు బిఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, ఫెడరేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో వివిధ కాలనీవాసులు, మహిళలు సైతం భాజపా లో చేరారు. ఈ మేరకు జిల్లెలగూడ గాయత్రీనగర్ నుండి నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి తరలివెళ్ళిన వీరంతా అక్కడ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచందర్‌రావు, చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాద్‌వ్, తెలంగాణ బిజెపి రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్‌రెడ్డిల సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వంటేరు నర్సింహారెడ్డి, జాజాల మల్లారెడ్డి, ఎర్ర ఆంజనేయులు, కె.నాగేశ్వర్‌రావు, కాయితి ప్రేమ్ చందర్‌రెడ్డి, శాంతమూర్తి, ఫణి కిరణ్, సుధా కేశవ్, వెంకట్‌రెడ్డి, బోధనపల్లి రంజిత్‌రెడ్డి, వంగ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, బద్దం భాస్కర్, అనంతరెడ్డి, శ్రీధర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, విజయలక్ష్మి నాయుడు, మాలతిరెడ్డి, సునీతారెడ్డి, పద్మ, చందనారెడ్డి, సునంద, నాగశ్రీ, సత్యభామ, సిహెచ్ భారతి, గోపాల్‌రెడ్డి, శేషాచారి, అభినందన్, హరికుమార్, భూపా ల్‌రెడ్డి, రాజష్, ప్రణీత్, విక్రమ్, గోపిరెడ్డి, వెంకటేశ్, రాందేవ్, నలిన్‌కుమార్, సంతోష్, శేఖర్, నవీన్, తేజ, సిద్ధులతో పాటు పలువురికి రామచందర్‌రావు బిజెపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరడం పార్టీకి శుభ పరిణామని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడి దార్శనిక నాయకత్వంపై నమ్మకం, విశ్వాసంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల విముఖతతోనే బిజెపిలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత వంటేరు నర్సింహారెడ్డి, పలువురు నాయకులు, కాలనీ అసోసియేషన్స్ ఫెడరేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు

## గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా యూత్ కాంగ్రెస్ ధర్నా

**ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త** : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల కొరత సృష్టించి, ధరలను ఇష్టారాజ్యంగా పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, పేద ప్రజల నడ్డి విరుస్తోందని ఆరోపించారు. పేద ప్రజలకు గ్యాస్ సిలిండర్స్ అందుబాటులోకి తెచ్చే వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ గారు మాట్లాడుతూ గ్యాస్ సామాన్యుడికి అందుబాటులోకి రాకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారు. పేదల కడుపు కొడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరతను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మక్ అజయ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, చంద్రిక, కార్యదర్శి శ్రీవిద్య, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మోనిష్ యాదవ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్, ఇషాద్ ఖాన్, ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు అశోక్, జయంత్ గౌడ్,ప్రశాంత్ గౌడ్, వాసు నాయక్, షాహిద్, యువజన కాంగ్రెస్ నాయకులు కాప్రా అరుణ్, వినీష్, బాపిరెడ్డి, భాను, బజార్ నవీన్ గౌడ్, రామ్ రాజ్ గౌతం, శేఖర్, శివ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు జక్కిడి శివచరణ్‌రెడ్డి, ఆకారపు అరుణ్ తదితరులు

## రామంతాపూర్ డివిజన్‌కు రూ.8.36 కోట్ల నిధులు మంజూరు

**-బిఆర్ఎస్ నేతల సంబరాలు : ఎమ్మెల్యే చొరవతో నిధులు**

**రామంతాపూర్, మార్చి 14 ప్రభాతవార్త :** రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ల అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో రూ. 8.36 కోట్ల విలువైన 15 అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని పలువురు బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్‌లో నిధుల విడుదల సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు, సీనియర్ నేత పసుల ప్రభాకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో పాత రామంతాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సుమారు 15 అభివృద్ధి పనులకు రూ. 8.36 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ నిధులతో కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ, బాక్స్ డ్రైయిన్‌లు, కమ్యూనిటిహాల్స్, స్మశానవాటికల అభివృద్ధి చేపడుతామని తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిధుల విడుదలకు సహకరించిన మాజీ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొప్పు నర్సింగ్ రావు, సూరం శంకర్, చాంద్ పాషా, శంకర్, కె ఎన్‌చారి, మనీష్ ,ఆపిల్ శ్రీనివాస్, ఆలే రమేష్ ,ఫయాజ్, సమీర్ ,సమ్మద్ ,మహేందర్ ,మద్దూరి శ్రీను, సాగర్ ,ముత్యాల మధు ,రవి ,మారుతీ ,లడ్డు, రావ ఎకృష్ణ, బాబురావు, రాకేష్, సంధ్య ,లక్ష్మి ు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న, పసుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు

### రూ.80లక్షలతో సిసి రోడ్ల పనులు : ఎం.రజితరెడ్డి

లక్ష్మినారాయణ కాలనీలో సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

**రామంతాపూర్, మార్చి 14 ప్రభాతవార్త :** రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ రూ.80 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మాజీ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం లక్ష్మీనారాయణ కాలనీలో సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సిసి రోడ్డు పూర్తయిన వెంటనే మరో రూ.42 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామని తెలిపారు. లక్ష్మీనారాయణ కాలనీలో నోబుల్ హోటల్ నుండి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.42 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. త్వరలోనే ఈ పనులను పూర్తి చేయనున్నట్లు గా తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షుడు లూకాస్, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, మధుబాబు, సందీప్, బ్రహ్మచారి, భాస్కర్, హరి, నిరంజన్ రావు, సల్లా ప్రభాకర్ రెడ్డి, ఇస్మాయిల్, దుర్గాప్రసాద్, ఆర్టీసీ కుమార్, రాజశేఖర్, క్రాంతి, సంతోష్, కేశవ, రాములన్న, వెంకటేశ్వరరావు,యాదగిరి, భాస్కర్, రామారావు, భాష, సుజాత, స్వరూప, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న నిరుపేదలకు బిజెపి నేత జగన్ చేయూత

ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త : రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన శ్రీనగర్ కాలనీ నివాసి రాజు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో వారి కుటుంబం తీవ్ర అర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నేత వల్లపు జగన్ యాదవ్ పలువురు పార్టీ నేతలతో కలిసి వారి ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులు అందజేశారు. అర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు నాసు సతీష్, రమేష్, వెంకటరెడ్డి, బిక్షపతి, ఉపేందర్, ఆనంద్, శ్రీనివాస్ , రామబ్రహ్మం, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉప్పల్ మినీ శిల్పారామంలో కదజన్ నృత్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వైష్ణవి మాణిక్యాల ఆధ్వర్యంలో కూచిపూడి మరియు కదజక్ నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా రాజరాజేశ్వరీ, గురు వందన, నటేశ కౌతం, ద్రుపద్, మామవతు శ్రీ సరస్వతి, అష్టపడి, జతిస్వరం, తీన్తాల్, భో శంభో, ముద్దుగారే యశోద, సూఫీ తదితర అంశాలను కూచిపూడి గురువు వైష్ణవి మాణిక్యాల మరియు కదజక్ గురువు రాధికా అరోరా శిష్య బృందం ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు రమణి సిద్ధి ముఖ్య అతిథిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఉప్పల్‌లో ముస్లింకు రంజాన్ కానుకల పంపిణీ : ఎం.రజితరెడ్డి

**ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త :** రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ పెద్ద మసీదులో ముస్లింకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో చేసుకోవాలని, మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా మోలానా, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఈగ అంజయ్య ముదిరాజ్, బజార్ జగన్నాదజ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, బూసం రఘునాదజ్ రెడ్డి,అస్లాం, అజ్జు, అల్లా భాషా, జలీల్, కాసిం, ఆసిఫ్, అన్వర్ పాషా, అఫ్జల్, ఇషాద్, ఆసిఫ్, బజారు నవీన్ గౌడ్, రంగుల శేఖర్ పలువురు మసీదు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## చంపాపేటలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో చంపాపేటలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. రంజాన్ మాసం సహనం, ధాతృత్వం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మసీదు కమిటీ ప్రతినిధులు ు పాల్గొన్నారు.

## నాచారం ఓల్డ్ విలేజ్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్

పనులను పర్యవేక్షిస్తున్న మాజీ కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మార్చి 14 ప్రభాతవార్త : నాచారం ఓల్డ్ విలేజ్ ప్రాంతంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని స్థానికులతో కలిసి తెలుసుకున్నారు. ఇప్పటికే నాచారం ఓల్డ్ విలేజ్‌లో సుమారు రూ.1 కోటి 5 లక్షల వ్యయంతో పలు సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఒక రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండడంతో, ఆ రోడ్డు నిర్మాణాన్ని తాజాగా లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ నాచారం ప్రాంతంలో ఇంకా సుమారు రూ.7 కోట్ల విలువైన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, ఈశ్వర్ గౌడ్, సాయిబాబా, ఎల్లేష్ తదితరులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు దళిత జన సమితి వినతి పత్రం

నాచారం, మార్చి 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇండస్ట్రీ మరి యు ఐటీ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ సెక్రెటేరియట్‌లో దళిత జన సమితి రాష్ట్ర అధ్య క్షుడు బొజ్జ యాదగిరి ఆ ధ్వర్యంలో ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబును ఆయన ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండస్ట్రీ, ఐటీ రంగాలు మరింతగా అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఎంతో విలువైన చదువులు పూర్తిచేసిన యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పరిశ్రమ రంగాన్ని అభివృద్ధి చేస్తే యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని, చిన్నా పెద్ద పరిశ్రమలకు యూనిట్‌కు సబ్సిడీతో పాటు బ్యాంకుల ద్వారా రూ.1 కోటి వరకు రుణం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిడి చెట్టి చంద్రమౌళి, కూనూరి కుమార్ గౌడ్, సిహెచ్ బాలయ్య పాల్గొన్నారు.

## ఉప్పల్, మేడిపల్లి పోలీస్‌స్టేషన్ సిఐల బదిలీ

ఉప్పల్, మార్చి 14 ప్రభాతవార్త : ఉప్పల్, మేడిపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలు బదిలీ అయ్యారు. ఉప్పల్‌లో సిఐగా పనిచేస్తున్న ఎ.భాస్కర్‌ను మల్కాజిగిరి ఇఒ కార్యాలయానికి బదిలీ చేశారు. ఉప్పల్ సిఐగా ప్రస్తుత డిఐ వై.రామలింగారెడ్డిని నియమించారు. మేడిపల్లి సిఐగా పనిచేస్తున్న గోవిందరెడ్డిని బదిలీ చేసి ఆయన స్థానంలో అల్వాల్ ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న సి.హెచ్.శంకరయ్యను నియమించారు. ఈ మేరకు మల్కాజిగిరి కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే కొత్త అధికారులు బాధ్యతలు స్వీకరిస్తారు.